# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 62 పేజీలు - 6 శనివారం 25 జనవరి 2025


## కేసు లేకుండా చేసేందుకు లంచం

- ఎసిబికి చిక్కిన షానియాత్ గంజ్ సిఐ

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** ఓ కేసులో పేరు తప్పించేందుకు లంచం తీసుకుంటూ ఇన్స్‌స్పెక్టర్ ఎసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా శుక్రవారం పట్టుబడ్డాడు. షాహినాయత్ గంజ్ ఇన్స్‌స్పెక్టర్‌గా గతంలో బాలు చౌహాన్ పనిచేశాడు. ఆ సమయంలో మిస్సింగ్ కేసు నమోదైంది. ఇందులో ఓ వ్యక్తిని నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు రూ. 1,50,000 డిమాండ్ చేశాడు. డబ్బులు ఇవ్వాలని బాధితుడిని వేధింపులకు గురిచేశాడు, ఈ క్రమంలోనే రూ. 50,000 ఇస్తే కేసు లేకుండా చేస్తానని చెప్పాడు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఎసిబి అధికారుల సూచనల మేరకు ఇన్స్‌స్పెక్టర్‌కు డబ్బులు ఇస్తుండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఇన్స్‌స్పెక్టర్‌ను అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టు ఆదేశాల మేరకు సిఐని చంచల్‌గూడ జైలుకు తరలించారు.




- తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళిక
- మెట్రో ఫేజ్-2 కింద ఆరు కారిడార్లను గుర్తించాం
- మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వండి
- కేంద్రమంత్రి ఖట్టర్‌తో సమీక్షలో సిఎం రేవంత్ విజ్ఞప్తి

# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) 2.0 కింద తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశ పట్టణ జనాభాలో ఎనిమిది శాతం ప్రజలు తెలంగాణలో ఉన్నారని సీఎం తెలిపారు. పీఏంవై (యూ)తోపాటు పట్టణాభివృద్ధి, విద్యుత్ శాఖల పనితీరుపై కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. బేగంపేటలోని హోటల్ ఐటీసీ కాకతీయలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ తో అర్బన్ అండ్ పవన్ సెక్టర్‌పై జరిగిన సమీక్షా సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపర్యటనలో ఉన్న కేంద్రమంత్రి ఖట్టర్ ఉదయం కరీంనగర్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ చేరుకుని సిఎంతో సమీక్షించారు. పీఎంఏవై 2.0లో చేరిన తొలి రాష్ట్రమైన తెలంగాణ ఇళ్ల నిర్మాణానికి సమగ్రమైన డాటా, పూర్తి ప్రణాళికతో సన్నద్ధంగా ఉన్నందున రాష్ట్రానికి 20 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. దేశంలోని మహా నగరాలైన ఢిల్లీ, చెన్నై,

వివరాలు 2లో




# దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

- తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం
- కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి
- అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి



- మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..కెసిఆర్ సిఎం
- సిరిసిల్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కెటిఆర్

కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో


# తీవ్ర అసంతృప్తి

**తొలి అక్షరం/రాజన్న సిరిసిల్ల,జనవరి 24:** కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజలు తగిన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, సిఎంగా కెసిఆర్ ఉంటారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ అన్నారు. సిరిసిల్లలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్‌లు, కౌన్సిలర్ల పదవీ కాలం ముగిసిన నేపథ్యంలో స్థానిక తెలంగాణ భవన్‌లో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ..పదవీకాలం పూర్తయిన మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. బిఆర్ఎస్‌కు పోయింది అధికారమే కానీ ప్రజల అభిమానం కాదని, మనలోని పోరాట పటిమ దూరం కాలేదని అన్నారు. కాంగ్రెస్‌తో బిఆర్ఎస్‌ను

వివరాలు 2లో

## బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

- హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్




## పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై ఫిర్యాదులు



- నాలుగు పథకాల ప్రారంభానికి సిద్ధం
- రైతు భరోసాకు నిధులు సమీకరణ

## తెలంగాణలో ముగిసిన గ్రామ సభలు

**తొలి అక్షరం/హైదరాబాద్, జనవరి 24:** రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 16,348 గ్రామ, వార్డు సభలు పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గత నాలుగు రోజులుగా

వివరాలు 2లో

# గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదు


- అప్పలకుప్పకు వడ్డీలు కట్టలేక పోతున్నాం
- దావోస్‌లో తెలంగాణకు భారీగా పెట్టుబడులు
- పటాన్‌చెరు కాంగ్రెస్ వ్యవహారంపై విచారణ
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** భారాస గత పదేళ్లలో రాష్ట్రాక్రి చేసిందేమీ లేదని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. భారాస ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులూ పెద్దగా ఏమీ లేవని చెప్పారు. ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే పెట్టుబడిదారులకు నమ్మకం కుదిరింది. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకొచ్చాయి. మమ్మల్ని విమర్శించే ప్రతిపక్షాలు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రజలను మభ్యపెట్టడం.. ఆచరణ సాధ్యంకాని హామీలివ్వడమే భారాస పని. గత ప్రభుత్వ పాలనతో నెలకు రూ. ఆరున్నర వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. మంచి పనులు జరుగుతున్నప్పుడు ప్రశంసించడం నేర్చుకోండి. తాజాగా రాష్ట్రానికి రానున్న పెట్టుబడులతో 50వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముంది' అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు



ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పెట్టబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఏం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్

వివరాలు 2లో



## మంత్రి ఉత్తమ్‌కుమార్ కాన్వాయ్‌కు ప్రమాదం

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి24:** తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ కాన్వాయ్‌కు శుక్రవారం ప్రమాదం జరిగింది. హుజూర్‌నగర్ నుంచి జాన్‌పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళుతుండగా.. సూర్యాపేట మండల కేంద్రమైన గరిడేపల్లిలో కాన్వాయ్‌ని ఒక్కసారిగా ఆపడంతో వెనక నుంచి వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. 8 కార్ల ముందు భాగాలు ధ్వంసమయ్యాయి. మంత్రి ఉత్తమ్‌కు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో భద్రతా సిబ్బంది, నేతలు, కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో కొంతసేపు ఆందోళన నెలకొంది.

## పేదల కోసం పరితపించిన కర్పూరీ ఠాకూర్




జయంతి వేడుకల్లో మంత్రి కిషన్ రెడ్డి

# పేదల కోసం పరితపించిన కర్పూరీ ఠాకూర్


## - జయంతి వేడుకల్లో మంత్రి కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** భారతరత్న కర్పూరి ఠాకూర్.. పేదల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు.ఆయన చిత్రపటం వద్ద కిషన్ రెడ్డి, పార్టీ శ్రేణులు నివాళులు అర్పిం చారు. తర్వాత బీజేపీ–2025 డైరీని కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. సోషలిస్టు నాయకుడిగా విద్యార్థి దశలోనే కర్పూరి అనేక పోరాటాలకు రూపకల్పన చేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బడుగు, బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. బిహార్‌కు విద్యాశాఖ మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.దేశ వ్యాప్తంగా భాజపా అధ్వర్యంలో కర్పూరి ఠాకూర్ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థి దశలోనే ఆయన అనేక పోరాటాలకు రూపకల్పన చేశారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు. బిహార్ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రిగా సేవలు అందిం చిన ఆయన.. అప్పట్లోనే విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. ఓబీసీల అభ్యున్నతి కోసం కర్పూరి ఠాకూర్ విశేషమైన సేవలు అందించారు. పార్టీలకు అతీతంగా జన నాయకుడిగా కర్పూరి ఠాకూర్ పేరు తెచ్చుకున్నారు' అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై ఫిర్యాదులు

## - అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా సమగ్ర సర్వే



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 24:** హైదరాబాద్ అమీన్‌పూర్ మున్సిపాలిటీలో సమగ్ర సర్వేకు హైడ్రా సిద్ధమైంది. రహదారులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జాలపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఆక్రమణలపై నిగ్గు తేల్చే పనిలో హైడ్రా అధికారులు ఉన్నారు. తమ కాలనీలోని పార్కులు, రహదారులతో పాటు కొన్ని ఎ÷–లాట్లను పక్కనే ఉన్న గోల్డెన్ కీ వెంచర్స్ వారు ఆక్రమించారంటూ హైడ్రాకు వెంకటరమణ కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 152, 153లో ఉన్న వెంకటరమణ కాలనీలో హైడ్రా అధికారులు సర్వే చేశారు. పార్కులు, రహదారులు కబ్జాకు గురైనట్లుగా నిర్ధారణకు హైడ్రా అధికారులు వచ్చారు. వెంకటరమణ కాలనీలోకి చొరబడి గో÷–డలెన్ కీ వెంచర్స్ ఆక్రమణలకు పాల్పడినట్లు ప్రాథమిక నిర్ధారణ చేశారు. ఈ విషయంలో మరింత లోతైన సర్వే చేయించేందుకు హైడ్రా అధికారులు చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ సర్వే ఆఫ్ ఇండియా , ఏడీ సర్వే సంయుక్త ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేసేందుకు హైడ్రా అధికారులు ప్రయత్నం చేశారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని వెంకటరమణ కాలనీకి ఆనుకుని పలు కాలనీల నుంచి కూడా హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఇలా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో సమగ్ర సర్వే చేసేందుకు హైడ్రా అధికారులు సిద్ధమయ్యారు. అందరి సమక్షంలో పారదర్శకంగా జరిగే ఈ సర్వేలో భాగస్వామ్యం కావాలని హైడ్రా అధికారులు కోరారు. హైడ్రా సర్వే అంటూ చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులను గో÷–డలెన్ కీ వెంచర్స్ నిర్వాహకులతో పాటు.. పలువురు ఆక్రమణదారులు తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి ఆక్రమణలు కప్పి పుచ్చుకోడానికి చేస్తున్న ప్రయత్నాలకు ఎవరూ బలి కావద్దని హైడ్రా అధికారులు సూచించారు. ఇప్పటికే పలు ఆరోపణల నేపథ్యంలో గో÷–డలెన్ కీ వెంచర్స్ ఆస్తులను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్(ఈడీ) అటాచ్ చేసిన విషయం విధితమే. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని ఆర్టీసీ కాలనీ, రంగారావు వెంచర్, చక్రపురి కాలనీ వాసులు కూడా ఏమైనా కబ్జాలుంటే ఫిర్యాదు చేయాలని.. ఈ సమగ్ర సర్వేలో వారిని కూడా భాగస్వామ్యం చేస్తామని హైడ్రా అధికారులు చెప్పారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని కాలనీ వాసులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఏమైనా ఫిర్యాదులుంటే హైడ్రా కార్యాలయానికి వచ్చి నేరుగా ఫిర్యాదు చేయాలని హైడ్రా అధికారులు సూచించారు.

# తెలంగాణకు 20 లక్షల ఇండ్లు మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూరుతో పోల్చితే హైదరాబాద్‌లో మెట్రో కనెక్టవిటీ తక్కువగా ఉందని, ఈ నేపథ్యంలో మెట్రో ఫేజ్–2 కింద ఆరు కారిడార్లను గుర్తించామని మనోహర్‌లాల్‌కు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కారిడార్ –4: నాగోల్–శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), కారిడార్–5: రాయదుర్గం–కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), కారిడార్–6: ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), కారిడార్–7: మియాపూర్–పటాన్‌చెరు (13.4 కి.మీ.), కారిడార్–8: ఎల్ బీ నగర్–హయత్ నగర్ (7.1 కి.మీ), కారిడార్– 9: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం–ఫోర్త్ సిటీ (స్కిల్ యూనివర్సిటీ) (40 కి.మీ.) ఉన్నాయని వివరించారు. మొదటి అయిదు కారిడార్ల (76.4 కిమీ) కోసం డీపీఆర్లు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి సీఎం రేవంత్ రెడ్డి తెచ్చారు. ఈ కారిడార్ల నిర్మాణానికి రూ.24,269 కోట్లు వ్యయమవుతుందన్నారు. డీపీఆర్లు ఆమోదించడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యం (జేవీ) కింద చేపట్టి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్‌కు చేయూతనివ్వాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీలో మురుగు చేరకుండా నదికి ఇరువైపులా 55 కి.మీ. (మొత్తంగా 110 కి.మీ.) కాలువలు, బాక్స్ డ్రెయిన్లు, ఎస్టీపీల నిర్మాణానికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతోపాటు సమీపంలోని 27 పట్టణ పాలక సంస్థల పరిధిలో మురుగు నీటి నెట్‌వర్క్ నిర్మాణానికి రూ.17,212 కోట్లతో సమగ్ర మురుగునీటి మేజర్ ప్లాన్ (సీఎస్ఎంపీ) తయారు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అమృత్ 2.0 లేదా ప్రత్యేక ప్రాజెక్టుగా సీఎస్ఎంపీని గుర్తించి నిధులు సమకూర్చాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మాస్టర్ ఎ÷–లాన్‌ను నోటిఫై చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. వరంగల్‌లో రూ.41,70 కోట్లతో సమగ్ర భూగర్భ నీటి పారుదల (యూజీడీ) పథకాన్ని చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్తంగా పేదలకు కోటి ఇండ్ల నిర్మాణం

- తెలంగాణకు అదనంగా ఇవ్వడానికి సిద్ధం
- కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ వెల్లడి
- అభివృద్ధి తప్ప రాజకీయం లేదన్న బండి

**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి 24:** ఈ ఏడాది దేశవ్యాప్తంగా కోటి ఇండ్లను నిర్మించబోతున్నట్లు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ అన్నారు. తెలంగాణకు రావాల్సిన వాటా కంటే ఎక్కువ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. కరీంనగర్ డంప్ యార్డ్‌ను ఎత్తేస్తాం. అందుకు అవసరమైన నిధులన్నీ కేంద్రమే మంజూరు చేస్తుందని అన్నారు. . విద్యుత్ విషయంలోనూ తెలంగాణకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నా' అని కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి మనోహర్ లాల్ కట్టర్ శుక్రవారం శంకుస్థాపనలు, ప్రారంభాలు చేశారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో కరీంనగర్‌కు చేరుకున్న ఖట్టర్‌కు కేంద్రమంత్రి బండి సంజయ్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రమంత్రి శంకుస్థాపనలు చేశారు. కరీంనగర్‌లో 24 గంటల తాగునీరు, మల్టీ పర్పస్ పార్క్‌ను కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, బండి సంజయ్ కుమార్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం హౌజింగ్ బోర్డు కాలనీలో జరిగే బహిరంగ సభలో కేంద్రమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండిసంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో తనకు ఎలాంటి విభేధాలు లేవని అన్నారు. గంగుల కమలాకర్‌తోనే కొద్దిగా గ్యాప్ ఉందని త్వరలో అదికూడా సెట్ అయిపోతుందన్నారు. కరీంనగర్‌ను అభివృద్ధి చేయడమే తనకు తెలుసన్నారు. జిల్లా అభివృద్ధి కోసం రాజకీయాలలకు అతీతంగా కలిసి పనిచేయాలని కోరుతున్నామన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కంకణం కట్టుకున్నానన్నారు. కరీంనగర్‌లో నాలుగు వేల ఇండ్లకు నిరంతరాయంగా 24 గంటల పాటు నీళ్లు సరఫరాల అవుతాయన్నారు. పేదరికం నుంచి హర్యానా సీఎంగా, కేంద్రమంత్రిగా ఎదిగిన మనోహర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. కరీంనగర్‌లో డంప్ యార్డ్‌తో ప్రజలు అల్లాడిపోతున్నారని.. డంపింగ్ యార్డు సమస్య నుంచి కరీంనగర్ ప్రజలకు విముక్తి కల్పిస్తామన్నారు. స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే కొట్లాడి సాధించినట్లు తెలిపారు.



వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాదం స్కీంలో చేరుస్తున్నామని తెలిపారు. అలాగే కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను రామాయణ్ సర్క్యూట్‌లో చేరుస్తామన్నారు. సిరిసిల్ల, వంగర ప్రాంతాల్లో నవోదయ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఈఎస్ఐ ఆస్పత్రిని కూడా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వం 10 ఏళ్లలో తెలంగాణ కు 12 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, రోడ్ల కోసమే లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని, రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జాతీయ రహదారులను అభివృద్ధి చేశామని బండి సంజయ్ వెల్లడించారు.

# బడ్జెట్‌కు చకచకా ఏర్పాటు

- హల్వా వేడుకల్లో పాల్గొన్న నిర్మలా సీతారామన్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జనవరి 24:** ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బ్జడెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను నార్త్ బ్లాక్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బడ్జెట్ తయారీ ప్రక్రియలో పాల్గొన్న అధికారులకు, సిబ్బందికి హల్వాను నిర్మలా సీతరామన్ స్వయంగా పంచిపెట్టారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి, ఉన్నతాధికారులు తుహిన్‌కాంత్ పాండే, అజయ్ సేథ్ తదితరులు ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా ఎనిమిదోసారి. ఓ వైపు జీడీపీ వృద్ధి మందగించిన వేళ (6.4 శాతం నమోదు కావొచ్చని అంచనా) 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఆమె బడ్జెట్ ప్రతిపాదించనున్నారు. ఈ సారి కూడా డిజిటల్ రూపంలోనే బ్జడెట్ ప్రవేశపెట్టనున్నారు. గడిచిన నాలుగు బడ్జెట్లుగా ఇదే పద్ధతిని అనురిస్తున్నారు. బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది – పార్లమెంట్‌లో దానిని ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే దాదాపు మరో వారం రోజుల పాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బ్జడెట్లోని ముద్రణ ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ లాక్–ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

# తెలంగాణలో ముగిసిన గ్రామ సభలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన గ్రామ/ వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామ సభలు 12,861, వార్డు సభలు 3,487 మొత్తం 16,348 నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు. ఇకపోతే రైతు భరోసా లెక్క తేలింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుకు యోగ్యమైన భూములు 1.49 కోట్ల ఎకరాలు ఉన్నట్టు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. వీటికి సీజన్?కు ఎకరాకు రూ.6 వేల చొప్పున రైతు భరోసా ఇచ్చేందుకు మొత్తం రూ.8,900 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మేరకు నిధులు విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్టు తెలిసింది. రైతు భరోసా కోసం ప్రభుత్వం నిధులు రెడీ చేసుకున్నది. ఇప్పటికే రూ.10 వేల కోట్ల మేర సేకరించింది. ఇందులో రైతు భరోసాకు అవసరమైన రూ.8,900 కోట్లు మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ త్వరలోనే ఉత్తర్వులు ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే ఏకకాలంలో కాకుండా ఎప్పటిలాగే విడతల వారీగా రైతు భరోసాను ప్రభుత్వం జమ చేయనుంది. ఎకరాకు రూ.6 వేల చొప్పున కోటి 49 లక్షల ఎకరాలకు ఇస్తే రూ.8,900 కోట్లు అవుతున్నది. గతంతో పోలిస్తే ఇది దాదాపు రూ.1,500 కోట్లు ఎక్కువ. ఏయే గ్రామాల్లో సాగుకు యోగ్యంకాని భూముల డిజిటల్ బ్లాకింగ్ పూర్తయిందో, ఆ గ్రామాల్లో ఎకరా వరకు భూములున్న రైతులకు ఈ నెల 26న పెట్టుబడి సాయం అందనుంది. ఇలా విడతల వారీగా పూర్తి స్థాయిలో నిధులను 15 రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. అయితే టీజీబీలో ఏపీజీవీబీ విలీనం నేపథ్యంలో ఆయా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న రైతులకు పెట్టుబడి సాయం జమ చేస్తే టెక్నికల్?సమస్యలు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఒకవేళ ఈ నెల 25 కల్లా ఆ బ్యాంకు నుంచి క్లారిటీ వస్తే ఆ మరుసటి రోజు యథావిధిగా నిధులు జమ చేస్తామని, లేదంటే ఆ ఖాతాదారులకు తర్వాత జమ చేస్తామని ఉన్నతాధికారులు వెల్లడించారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రాళ్లు, రప్పలు, కొండలు, వెంచర్లు, హైవేలు, ఇరిగేషన్, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం తీసుకున్న భూముల లెక్క తేల్చారు. ఇలాంటివి 3 లక్షల ఎకరాలకు పైగా ఉన్నట్టు గుర్తించారు. గ్రామ సభలు నిర్వహించి, ఆ భూముల సర్వే నెంబర్లను ఆన్‌లైన్‌లో బ్లాక్‌చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు పోల్చుకుని చూస్తున్నారని, గత పాలనలో ప్రజలు ఒక్కరోజు కూడా కష్టాలు పడలేదన్నారు.కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు కాంగ్రెస్‌పై తిరుగబడుతున్నారని అన్నారు. ప్రజాపాలనలో గత సంవత్సరం డిసెంబర్ నెలలో కోటి ఆరు లక్షల మంది దగ్గర దరఖాస్తులు తీసుకోగా, వాటిని బుట్టదాఖలు చేసి మళ్లీ దరఖాస్తులు కోరడంతో కేవలం జిరాక్స్ సెంటర్ల వారు మాత్రమే బాగుపడుతున్నారని వ్యాఖ్యానించారు. గ్రామసభల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరు వల్ల ప్రజలు అధికారులపై తిరగపడుతున్నారని, దీనివల్ల అధికారులు ఇబ్బందులు పడాల్సి వస్తున్నదన్నారు. గ్రామ సభలకు కాంగ్రెస్ మంత్రులు, శాసనసభ్యులు ఎందుకు హాజరవడం లేదని నిలదీశారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టడం, జైళ్లకు పంపడంపై దృష్టి తగ్గించి పాలనపై దృష్టి సారించాలని రేవంత్ సర్కార్‌కు హితవు పలికారు. ప్రభుత్వ ఏడాది పాలనలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పులు తెచ్చారన్నారు. గ్రామాల, పట్టణాల అభివృద్ధికి కొత్తగా నిధులివ్వకపోగా గతంలో బిఆర్ఎస్ ఇచ్చిన నిధులను నిలిపివేశారన్నారు. కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు మాత్రం గడుప దాటడం లేదన్నారు. బిఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా పనిచేయడం వల్ల గ్రామాలు పట్టణాలు వృద్ధి సాధించాయన్నారు. దేశంలో 3 శాతం కన్నా తక్కువ జనాభా ఉన్న తెలంగాణకు స్వచ్ఛతలో 30 శాతం అవార్డులు వచ్చాయన్నారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యపడిందన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడు ఆడ బిడ్డలు నీటికోసం బిందెలు, కుండలతో రో÷–డడెక్కలేదన్నారు. తెలంగాణలో ప్రస్తుతం క్రైమ్ రేట్ పెరిగిందని, మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, గాలి మోటార్లలో తిరుగుతున్న మంత్రులు, ముఖ్యమంత్రి ప్రజా సమస్యలను గాలికి వదిలేశారన్నారు. కోటి 67 లక్షల మంది మహిళలు మహాలక్ష్మి పథకం క్రింద ఇచ్చే రూ.2500 కోసం ఎదురుచూస్తున్నారన్నారు. తులం బంగారం ఎటుపాయె అన్నారు.100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని 400 రోజులు గడిచినా ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చల్మెడ లక్ష్మీనర్సింహారావు, మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఛైర్‌పర్సన్లు జిందం కళచక్రపాణి, రామతీర్థపు మాధవిరాజు, కౌన్సిలర్లు ఇతరులు పాల్గొన్నారు.

# గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)



జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. ఇకపోతే కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా ' అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్‌లో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

# మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో పుష్య మాసం శుక్రవారం మైసమ్మ తల్లికి పూజలు





**ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి24:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం 23వ వార్డు లక్ష్మీనరసింహ కాలనీ లో గల శ్రీ మైసమ్మ తల్లి దేవాలయంలో పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం పుష్య మాసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి పూజ కార్యక్రమంలో ముఖ్య అతితులుగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్లు, నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్ కు భారీ బాణాసంచా కాలుస్తూ యూత్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం పుష్య మాసంలో అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసినట్లు మలగారి సత్యనారాయణ తెలిపారు. ప్రతి నెల సంకష్ట చతుర్థి పూజా కార్యక్రమాలతో పాటు ప్రతి సంవత్సరం పుష్య మాసంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న పట్టణ సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ ను ప్రత్యేకంగా అభినందించారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగానే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆర్ కైలాస్ నాథ్, ఆర్ విజయ్, శ్రీశైలం, కుమార్, ఆర్ ప్రసాద్, భూషణ్, నరేష్, మల్లేష్, అగ్గనూరు రాజు, వజ్రం, నరసింహ, 28వ వార్డు గాంధీనగర్ కాలనీ స్థానికులు కోటిలింగం గౌడ్, శేరి శ్రీనివాస్ రెడ్డి, ఏ అభిలాష్, పి ప్రవీణ్, పూర్ణచందర్,యువ నాయకులు శివా చారి,సుదీర్, మధు, గుట్ట రాజు,నాయకులు, యూత్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## బోదకాలు వాళ్ళకు బకెట్లు పంపిణీ



**తొలి అక్షరం/నరసింహుల పేట జనవరి 24:** నరసింహుల పేట మండల కేంద్రంలోని సబ్ సెంటర్ హాస్పటల్లో శుక్రవారంబోదకాలు వాళ్ళకు బకెట్లు మగ్గులు ఆయింట్మెంట్లు టవల్స్ డిస్ట్రిబ్యూషన్ చేసినట్లు ఎం ఎల్ హెచ్ పి అన్వేష్. తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారుపదిమందికి బకెట్లుపంపిణీ చేసినట్లు డాక్టర్ తెలిపారుబోదకాలు వచ్చినవారు వాళ్ళకు బకెట్లు తీసుకునేవారు ఆధార్ కార్డు పట్టుకొని ఆస్పటల్ రాగలరు. ఏఎన్ఎం ప్రసన్నకుమారి. కృష్ణవేణి. ఆశ వర్కర్లు జ్యోతి వెంకటలక్ష్మి. సరస్వతి. తో పాటు తదితరులు పాల్గొన్నారు

## చెక్ డ్యాములను పరిశీలిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/బయ్యారం, జనవరి 24:** మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం,కనకయ్య ఆదేశానుసారం ఈరోజు బయ్యారం మండలం లోని పలు గ్రామపంచాయతీలైన రామచంద్రాపురం గ్రామ పంచాయతీలోని కొత్త తండా వద్ద గల సోమలకుంట పెండింగ్ పనుల పరిశీలన. అల్లి గూడెం గ్రామపంచాయతీ లోని పంది పంపుల వాగు పై చెక్ డాం నిర్మాణము కొరకుకోయగూడెం గ్రామపంచాయతీలో మసి వాగు పై చెక్కుడం నిర్మాణం పరిశీలిస్తూ రైతుల యొక్క వ్యవసాయ భూములకు సమృద్ధిగా నీటిని అందించే ఉద్దేశంతో ప్రభుత్వం ద్వారా ఈ యొక్క చెక్ డ్యాములను మంజూరు చేపించి వారి యొక్క ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచు విధంగా ఉండాలని ప్రతి ఒక్క రైతుకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయాలని చెప్పడం జరిగింది ఇరిగేషన్ అధికారులు ఏఈ, మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ సనప, సోమేష్ బత్తిని,రామమూర్తి గౌడ్ మాజీ సర్పంచ్ పోలబోయిన, వెంకటేశ్వర్లు చింత,ప్రసాద్ పూసం, రమేష్ పర్షిక,రాజు మహేష్, గ్రామస్తులు ప్రజలు తదితరులు ఈ యొక్క పరిశీలన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నాటు సారా తరలిస్తున్న ద్విచక్ర వాహనాల జప్తు

**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి 24:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలో నాటు సారా నిర్మూలలకై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా నెక్కొండ మండలంలో నర్సంపేట ఎక్సైజ్ అధికారులు విస్తృత వాహన తనిఖీలను చేపట్టగా చెరువు ముందరి తండా నుండి చెన్నారావుపేటకు నాటు సారను, తరలిస్తున్న ద్విచక్ర వాహనాన్ని మరియు 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, చెరువు ముందర తండాకు చెందిన బానోతు రాజేందర్,బానోతు ఈర్య,అనే వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది. అదేవిధంగా పెద్దకోర్పోల్ నుండి అలంకాని పేటకు వెళ్లే మార్గంలో వాహన తనిఖీలను చేపట్టి 15 లీటర్ల నాటసారాను తరలిస్తున్న ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని మర్లబాడ తండా కు చెందిన జర్పుల చందూలాల్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగింది . ఈ దాడులలో మొత్తం రెండు కేసులు నమోదు చేసి రెండు ద్విచక్ర వాహనాలు 25 లీటర్ల నాటుసారా ఒక మొబైల్ ఫోను జప్తు చేయడం జరిగింది. ఎస్ఐలు శార్వాణి,రాజన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ముదిరాజ్ ప్రజా చైతన్య బస్ యాత్ర

- స్వాగతం పలికిన బిజెపి నాయకులు అందె బాబయ్య ముదిరాజ్, షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ నాయకులు మంగ వెంకటేష్, అందె పైలయ్య



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి24 :** ముదిరాజ్ చైతన్య బస్సు యాత్రలో భాగంగా షాద్ నగర్ నియోజక వర్గ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ముదిరాజ్ సంఘం రాష్ట్రమహాసభ ఉపాధ్యక్షులు అందె బాబయ్య ముదిరాజ్ షాద్ నగర్ నియోజక వర్గం ముదిరాజ్ తాలూకా అధ్యక్షులు మంగా వెంకటేష్ ముదిరాజ్ కుల పెద్దలు మరియు స్థానిక నాయకులు స్వాగతం పలుకుతూ నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ నాయకులు భారీగా తరలి వచ్చి యాత్ర సభ్యులకు సంఘీభావం తెలిపారు..డా శివ ముదిరాజ్ నేతృత్వంలో చేస్తున్న బస్ యాత్రను మరియు వారి బృందాన్ని ఆదర్శంగా తీసుకోవాలని యువకులనుద్దేశించి మాట్లాడారు.తదనంతరం అందె బాబయ్య ముదిరాజ్ మాట్లడుతూముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లు అయినటువంటి బిసి–డి నుండి బిసి –ఏ లోకి రాకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను సామాజిక వెనకబాటు తనం రాజకీయ వెనకబాటు తనం గూర్చి చెప్తూ వాటి రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నామని దానికి యువత ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు.తర్వాత రాష్ట్ర ప్రభుత్వంను ఉద్దేశించి పండగ సాయన్న జయంతి మరియు వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వేదిక నుండీ కోరడం జరిగింది..Bc కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది కానీ కార్పొరేషన్ కి అరకొర నిధులు కేటాయించడం జాతిని అవమానించడమేనని కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన ఉన్న మా జాతికి 2000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరడం జరిగింది.అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సోదర,సోదరీమణులకు ఖచ్చితంగా అధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేయటం జరిగింది. యాత్రకు సంఘీభావం తెలుపుతూ వచ్చిన కుల పెద్దలు అందె బాబయ్య ముదిరాజ్,మంగ వెంకటేష్ ముదిరాజ్,అందే పైలయ్య ముదిరాజ్,కృష్ణయ్య ముదిరాజ్,భూపాల్ ముదిరాజ్,మంగ అశోక్ ముదిరాజ్,బుడ్డా నరసింహ ముదిరాజ్,అంజయ్య ముదిరాజ్,కుడుముల బాలరాజు ముదిరాజ్,కొండె యాదయ్య ముదిరాజ్,మరియు షాద్ నగర్ నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల రూపంలో ప్రజలపై భారం తగ్గించాలి

- తొర్రూర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్
- మున్సిపాలిటీ అధికారులకు వినతిపత్రం అందజేత

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జనవరి24:**పన్నుల రూపంలో ప్రజలపై భారం తగ్గించాలనీతొర్రూర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం తొర్రూర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపాలిటీ వారు గతంలో ఉన్న పన్నులను అధిక రేట్లు పెంచిననందున, తగ్గించాలని కోరుకుంటూ స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ మంగళంపల్లి రాంచంద్రయ్య,మున్సిపాలిటీ కమిషనర్ శాంతికుమార్ కి ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.ఈ సంధ్భంగా అధికారులు స్పందిస్తూ....ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారంకి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ చక్రపాణి,చలువాది సత్యనారాయణ,కోశాధికారి చిదురాల శ్రీనివాస్,వివిధ వ్యాపార ప్రతినిధులు, మున్సిపాలిటీ పాలకవర్గం పాల్గొన్నారు.



## అర్హులైన పేదవాడికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- కౌన్సిలర్ పెండెం లక్ష్మీరామానంద్



**తొలిఅక్షరం/నర్సంపేట, జనవరి,24:** నర్సంపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 19వ వార్డు కౌన్సిలర్ పెండం.లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుంది అమలు చేస్తుందని అధైర్యపడవద్దనిఅర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి అని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు 2 లక్షల వరకు రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు,మహిళల ఉచిత ఆర్టీసీ ప్రయాణం,గ్యాస్ సిలిండర్లు 500లకే అందిస్తున్నామని,త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,పథకాల ను కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ స్రవంతి, అర్పిచింతల మౌనిక,టీపీఎస్ సంధ్యారాణి,మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్,మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, వార్డు యూత్ అధ్యక్షులు కొండి రాజేష్, కొలువుల స్వామి,అందే రంజిత్, కొలువుల పవన్,కొలువుల శివ,తదితరులు పాల్గొన్నారు.

## గురజాల గ్రామ సభలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

- ఇది నిజమైన ప్రజా ప్రభుత్వం
- అర్హులకు అండగా నిలుస్తాం: ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నర్సంపేట ,జనవరి:** నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో జరిగిన గ్రామ సభలో పాల్గొన్న నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ..గెలిచినా నాటి నుంచి నిత్యం ప్రజల్లోనే ఉంటున్నామని,ప్రజా పాలన అందిస్తున్నామని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,పథకాలు ఈనెల 26 నుండి అమలు చేయనున్నామని అన్నారు, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే అభివృద్ధి,సంక్షేమం జోడేడ్ల మాదిరిగా ముందుకు సాగిస్తున్నాం నాడు ఎన్నికల హామీలలో భాగంగా ఆరు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చిన మాదిరిగానే ఇప్పటికే ఉచితంగా మహిళలకు బస్ ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ పంపిణి, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు అమలులో ఉన్నాయని గుర్తు చేశారు.మిగిలిన హామీలను నేడు ఎంతో ఘనంగా అమలు చేస్తున్నామని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామంలో కానీ, పట్టణం కానీ లేదు అని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రేషన్ కార్డుల పంపిణీ జరిగిందని విషయాన్ని గుర్తు చేశారు,నిజమైన అర్హులకు తప్పకుండ పథకాలు అమలు జరుగుతాయాని,ప్రతిపక్ష పార్టీలు గొడవలు చేయాలనీ చూస్తున్నారని ప్రజలే వాళ్ళకి సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు.అర్హులకు పేరు నమోదు కాకుంటే ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు ఈ పక్రియ నిరంతరం అని గుర్తు చేశారు.గడిచిన పదేళ్ల కాలంలో గత పాలకులు కొత్త రేషన్ కార్డు కానీ,కొత్త ఇండ్లు కానీ ఇచ్చిన దాఖలాలు లేవు కానీ ఇప్పుడు మాత్రం నక్క జిత్తులుగా నాటకాలు వేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గ పరిధిలోని నేరుగా తిరుగుతున్నానని,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.అధికారులు,ప్రజా ప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# యుపిఎస్‌ను అడ్డుకోవాలంటే వెంకటస్వామి గెలవాల్సిందే

- సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ.







**తొలి అక్షరం/నెక్కొండ, జనవరి 24:** వరంగల్ జిల్లా హనుమకొండ కేంద్రంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ హన్మకొండ జిల్లా కార్యవర్గ సమావేశం, జిల్లా అధ్యక్షుడు కందుల జీవన్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ ,విశిష్ట అతిథిగా వరంగల్ నల్గొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి రాబోతున్న యూనిఫైడ్ పెన్షన్ విధానం ను అడ్డుకోవాలంటే చట్టసభలో సిపిఎస్ యూనియన్ అభ్యర్థి ఉండాలని , ఎమ్మెల్సీ బరిలో ఉంటున్న డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తప్పకుండా గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు. సీపీఎస్ సంఘం ఏర్పడి ఏళ్లలోనే రాష్ట్రంలోని రెండున్నర లక్షల సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకి 16 లక్షల గ్రాట్యుటీ సౌకర్యం సాధించుకున్నామని, అదేవిధంగా ఉద్యోగి రిటైర్మెంట్ వరకు భద్రత చేకూర్చే ఫ్యామిలీ పెన్షన్ సౌకర్యం సాధించుకున్నామన్నారు. ఇక కేంద్ర ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని పిఎఫ్ ఆర్ డి ఏ ద్వారా ఏప్రిల్ 1 న నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాబోతున్న మరొక మోసపూరిత పథకం యూనిఫైడ్ పెన్షన్ స్కీం .దీన్ని తీవ్రంగా వ్యతిరేకించాలంటే చట్టసభల్లో మన సిపిఎస్ అభ్యర్థి ఉండాలన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామి మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు పెట్టుబడిదారులకు పబ్బం గడిపే సీపీఎస్ ను పాతర వెయ్యాలంటే , తప్పకుండా ఎన్నికల్లో పాల్గొని మొదటి ప్రాధాన్యత ఓటు తో గెలిపించాలని అభ్యర్థించారు.అనంతరం హనుమకొండ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ మరియు సిపిఎస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మేనిఫెస్టో విడుదల చేశారు. అదేవిధంగా ఇంటి ముందు ఇల్లాలి ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సమావేశంలో సిపియస్ యూనియన్ టీచర్ ఏమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బుచ్చన్న రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్,ఆవునూరి రవి,నాగముని, లక్ష్మణ మూర్తి, రవీందర్ రెడ్డి, డి. హరికుమార్, రాజు, సరళ రాణి, ఉమారని, ఆనంద్ కుమార్, అక్బర్, రఘుపతి, యెస్దని, శ్రీకాంత్, శంకర్, డా కరుణాకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## నర్సప్పగూడ గ్రామంలో ఊరి వేసుకొని యువకుడు మృతి



**తొలి అక్షరం/నందిగామ, జనవరి24:** రంగారెడ్డి జిల్లా, నందిగామ మండలంలోని నర్సప్పగూడ గ్రామంలో యువకుడు ఊరి వేసుకొని ఆత్మ హత్య చేసుకుని మృతి చెందిన ఘటన శుక్రవారం గ్రామంలో కలకలం రేపింది. నందిగామ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... నర్సప్పగూడ గ్రామానికి చెందిన అంకం కుమార్ (30) వ్యవసాయం చేసుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. తను ఈ మధ్యకాలంలో నూతనంగా ఇల్లు నిర్మించుకునాడు.కాగా ప్రస్తుతం మీరు ఉంటున్న ఈ ఇల్లు మీది కాదని నర్సప్పగుడ గ్రామానికి చెందిన మంగలి నందమయ్య రాజు,రవి,కుమార్, లింగం, అనిల్ పలుమార్లు ఇల్లు విడిచి వెళ్లాలని నా భర్త అంకం కుమార్ ను వేధించారు. మంగలి నందమయ్య మరియు వారి కుటుంబ సభ్యులు వేధింపులు భరించలేక నా భర్త గురువారం అర్ధ రాత్రి ఎవరు లేని సమయం లో ఇంట్లో ఫ్యాన్ కి ఊరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. నా భర్త మృతి కి కారణమైన వ్యక్తులను విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుమార్ భార్య తేజస్విని పిరియదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు సిఐ ప్రసాద్ తెలిపారు.

## అవకాశం ఇవ్వండి,పార్టీకి సేవచేస్తా..!!

- నా జీవితం ప్రజా సేవకే అంకితం..
- టిపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్‌కు వినతి..
- కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పెరుమాండ్ల గు ట్టయ్య గౌడ్..





**తొలి అక్షరం/నెల్లికుదురు,జనవరి 24:** అవకాశం ఇవ్వండి పార్టీకి సేవచేస్త అని రాష్ట్రకిషన్ సెల్ కో ఆర్డినేటర్ పెరు మాండ్ల గుట్టయ్య గౌడ్ అన్నారు.శుక్రవారం తొలి అక్షరం ప్రతినిధితో చరవాణిలో మాట్లాడుతూ, ఆయన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గాంధీ భవనంలో మర్యాద పూర్వకంగా కలిసి తన రాజకీయ ప్రస్తావనన్ని వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు.2024 లో భువనగిరి ఎన్నికల ఇన్చార్జి గా పనిచేయడం జరిగిందన్నారు.2023 లో టి పీసీసీ కిసాన్ సెల్ కోఆర్డినేటర్ జనగాం ,సూర్యాపేట జిల్లా ల ఇన్చార్జ్ గా,గతంలో ప్రజల మధ్య ఉంటూ 1984 లో డీ వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులుగా,1991-96 లో పి ఏ సీ ఎస్ డైరెక్టర్ గా నెల్లికుదురు ఎన్నిక కాగా 1996-2000లో సి ఐ టి యు కార్యదర్శిగా పనిచేయడం జరిగింద న్నారు.2000-04 లో కల్లు గీతకార్మిక సంఘం మహబూబాబాద్ ,వరంగల్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గా,2004-2009లో సిపిఐ నెల్లికుదురు మండల కార్యదర్శిగా,2009 లో ప్రజా రాజ్యం పార్టీ వరంగల్ మహబూబాబాద్ ఎన్నికల ఇన్చార్జి గా,2010లో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందన్నారు.2014 లో రత్తిరాంతండ ఎంపీటీసీ గా ప్రజలకు సేవ చేసే అవకాశం మొదటి సారి దక్కిందన్నారు.రెండవ సారి పార్వతమ్మ గూడెం ఎంపీటీసీ గా ఎన్నికై ఎంపీటీసీల జిల్లా అధ్యక్షులుగా ,2020 లో తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీ ఫోరం జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్నానని,గత 40 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళడం, వారికి ఆదదండగా నా జీవితం ప్రజాసేవకే అంకితంగా కొనసాగు తున్నాన్నని ఈ మధ్యలో నియామకాలు చేపట్టే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో గాని జిల్లా డిసిసి అధ్యక్ష పదవి లేదా నామినేటెడ్ పదవులలో మాకు అవకాశం ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. దానికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందించి మీలాంటి కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటదని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## హనుమకొండలో నిర్వహించిన డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ విజయవంతం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జనవరి24:** వరంగల్లో డి జే ఎఫ్ జర్నలిస్టుల మహాసభ నిర్వహించడం జరిగినది ఈ సమావేశానికి జర్నలిస్టులు హాజరయ్యారు. డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మాసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ..ఏ జర్నలిస్ట్ కైనా అన్యాయం జరిగితే అసలు ఊరుకునేది లేదు అని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు రావలసినవి కచ్చితంగా చేయాల్సిందిగా కోరడం కూడా జరిగింది.ఏ జర్నలిస్టు అయినా కూడా జర్నలిస్ట్ అని ఏ పేపర్ అయినా కూడా జర్నలిస్టులే అని అన్నారు చిన్న పెద్ద పేపర్ అంటూ ఏదీ లేదని ఎందుకంటే ఇప్పుడు ప్రపంచం మొత్తం ఫోన్లు ఇంటర్నెట్ బాగా వాడుతుంది కాబట్టి పెద్ద పేపర్ అంటూ చిన్న పేపర్ అంటూ ఏదీ లేదు జర్నలిస్టులంతా ఒక్కటే అని వారు అన్నారు.డిజెఎఫ్ ప్రధాన డిమాండ్స్ వర్కింగ్‌జర్నలిస్టులందరికీ ఎలాంటి వివక్షత లేకుండా అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలి.జర్నలిస్టులందరికి వారి కుటుంబ సభ్యులతోపాటు గో ఉచిత కార్పొరేట్ వైద్యం అందించాలి.జర్నలిస్టుల పిల్లలకు ఉచిత కార్పొరేట్ విద్య అందించాల తెలియజేశారు.




## షాద్ నగర్‌లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు ప్రారంభం







**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి24:** రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీలో నేడు గణతంత్ర దినోత్సవ వేడుకల లో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ శ్రీ ఎమ్ ఏ సత్తార్ , పాఠశాల ప్రిన్సిపల్ రఫత్ సుల్తానా , స్థానిక వార్డ్ కౌన్సిలర్ ప్రేమలత యుగంధర్ పాల్గొని ఆటల పోటీల వేడుకలను ప్రారంభించారు. ఇందులో భాగంగా డైరెక్టర్ విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలకు క్రీడలలో పాల్గొనడం చాలా ముఖ్యం ఎందుకంటే ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది మరియు వారి మానసిక స్థితిని పెంచుతుంది. క్రీడలు ఆరోగ్యకరమైన ఎముకలు మరియు కండరాలను నిర్మిస్తాయి, ఫిట్‌నెస్‌ను పెంచుతుంది, నిద్రను మెరుగుపరుస్తుంది, వాటిని సాంఘికీకరించడంలో సహాయపడుతుంది.ఇది వారి సహకార నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది మరియు ఊబకాయం వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడానికి చాలా కారణాలు ఉన్నాయి. అన్నింటికంటే , ఇది మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అని తెలియ పరచారు.

## రైతులకు ఎళ్లవేళలా అండగా ఉంటాం .. భరోసా ఇస్తున్నాం

- ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందం



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి24:** అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూర్ మండలం నేరడిగొండ తండాకు చెందిన ఆడే గజానంద్ రైతు కుటుంబాన్ని శుక్రవారం బీఆర్ఎస్ రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ బృందం పరామర్శించింది. కమిటీ చైర్మన్, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సభ్యులు మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, సత్యవతి రాథోడ్, జోగు రామన్న ఎమ్మెల్సీలు ఎంసీ కోటి రెడ్డి, యాదవ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బాధిత కుటుంబం సాదకబాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యయన కమిటీలు నియమించారన్నారు. అందులో భాగంగా నేడు ఇక్కడికి వచ్చామన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతులకు ఎళ్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మృతుడు గజానంద్ కుటుంబానికి సొంత డబ్బులు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ప్రజలను, రైతులను కాంగ్రెస్ మోసం చేస్తుందన్నారు. త్వరలోనే కేసీఆర్ నాయకత్వంలో మంచి వస్తాయన్నారు.



ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ రైతు ఆత్మహత్యల అధ్యయనం కమిటీ చైర్మన్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, సభ్యులు మాజీ మంత్రులు జోగు రామన్న, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీలు కోటి రెడ్డి, యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, బాజీ రెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ సహకార యూనియన్ రాష్ట్ర చైర్మన్ రాజా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ వార్డు కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమం








**తొలి అక్షరం/తొర్రూర్ ప్రతినిధి, రాష్ట్ర బ్యూరో(సాంబ),24:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా 16 వార్డులో 16 వార్డ్ కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల దరఖాస్తులు తీసుకునే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,వార్డ్ ఆఫీసర్ రేణుక,అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

**తొలి అక్షరం/కోరుట్ల జనవరి 24:** మెట్ పల్లి పట్టణం లో శుక్రవారం తొమ్మిదో వార్డు లో నిర్వహించిన గ్రామసభలో ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు మెట్ పల్లి వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మరియు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు లు ఖుతుబ్ పాషా మున్సిపల్ అధి కారులు నాయకులు కాలనీవాసు లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కోహ్లీని భయపెడుతున్న సూర్య.. అనుకున్నదే అవుతోంది

టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఖాతాలో లెక్కలేనని రికార్డులు ఉన్నాయి. దశాబ్దంన్నరకు పైగా కెరీర్‌లో ఎన్నో పాత రికార్డులకు పాతర వేశాడు కింగ్. కొన్ని ఆల్‌టైమ్ రికార్డులు బ్రేక్ చేసి ఎవరికీ అందని స్థాయికి చేరుకున్నాడు. బ్యాట్‌తో పరుగుల వరద పారిస్తూ ఈ తరంలో మోడర్న్ గ్రేట్‌గా అందరి మెప్పు పొందుతున్నాడు. బ్యాటర్‌గానే కాదు.. కెప్టెన్‌గానూ టీమిండియాకు ఎన్నో అద్భుత విజయాలు కట్టబెట్టాడు కోహ్లీ. మూడు ఫార్మాట్లలోనూ దూకుడైన సారథ్యంతో జట్టును గెలుపుబాటలో నడిపిస్తూ పలు రికార్డులు క్రియేట్ చేశాడు. అయితే ఇప్పుడో విరాట్ రికార్డు ప్రమాదంలో పడింది. అదేంటో ఇప్పుడు చూద్దాం..కింగ్‌కు స్కై సవాల్!టీ20 క్రికెట్‌లో టీమిండియాకు అత్యుత్తమ సారథిగా ఉన్నాడు రోహిత్ శర్మ. అతడి నాయకత్వంలో ఆడిన 62 మ్యాచుల్లో 50 విజయాలు నమోదు చేసింది భారత్. పొట్టి ఫార్మాట్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ ఇండియా కెప్టెన్స్‌లో హిట్‌మ్యాన్ తర్వాత స్థానంలో లెజెండ్ మహేంద్ర సింగ్ ధోని ఉన్నాడు. అతడి హయాంలో ఆడిన 72 మ్యాచుల్లో 42 గెలుపులు నమోదు చేసింది మెన్ ఇన్ బ్లూ. ఈ



లిస్ట్‌లో థర్డ్ ప్లేస్‌లో ఉన్నాడు కింగ్ కోహ్లీ. అతడి నేతృత్వంలో 50 మ్యాచుల్లో 32 విజయాలు సాధించింది భారత్. ఈ జాబితాలో నాలుగో స్థానంలో కొనసాగుతున్న సూర్యకుమార్ యాదవ్ అతడ్ని భయపెడుతున్నాడు. రోహిత్‌నూ దాటేస్తాడా?టీ20 వరల్డ్ కప్–2024 తర్వాత భారత టీ20 జట్టు సారథ్య పగ్గాలు చేపట్టాడు సూర్య.

అంతకుముందు కూడా పలు మ్యాచుల్లో టీమ్‌ను ముందుండి నడిపించాడు. అయితే పొట్టి ప్రపంచ కప్ ముగిసినప్పటి నుంచి మిస్టర్ 360 పూర్తిస్థాయి సారథిగా మారాడు. అతడి సారథ్యంలో ఇప్పటివరకు ఆడిన 18 మ్యాచుల్లో ఏకంగా 15 మ్యాచుల్లో విజయఢంకా మోగించింది టీమిండియా. యువ ఆటగాళ్లను దూకుడైన సారథ్యంతో నడిపి స్తున్నాడు సూర్య. అతడు ఇలాగే టీమ్‌ను నడిపిస్తూ పోతే మరో ఏడాదిలో కోహ్లీ (32 గెలుపులు) రికార్డు తుడిచిపెట్టుకుపోవడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇంకో రెండేళ్ల పాటు నిలకడగా విజయాలు సాధిస్తే రోహిత్‌ను కూడా సూర్య భాయ్ అధిగమించడం పక్కా అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# వచ్చాడు.. ఔట్ అయ్యాడు.. రిపీట్.. ఇక ఆ దేవుడే కాపాడాలి

వచ్చాడు, ఆడాడు, పోయాడు.. రిపీట్. కొన్నాళ్లుగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మది ఇదే పరిస్థితి. వన్డేలు, టెస్టులు.. ఫార్మాట్ ఏదైనా బ్యాట్‌తో చెలరేగే రోహిత్ ఇటీవల కాలంలో వరుసగా ఫెయిల్ అవుతున్నాడు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీస్‌ల్లో దారుణంగా విఫలమైన హిట్‌మ్యాన్.. సిడ్నీ టెస్టులో బరిలోకి దిగలేదు. దీంతో పేలవ ఫామ్ నుంచి బయటపడేందుకు దేశవాళీ క్రికెట్‌ను నమ్ముకున్నాడు. జమ్మూ కశ్మీర్‌తో మ్యాచ్‌లో బ్యాట్‌తో విజృంభించాలని భావించాడు. అయితే అతడికి తట్టుకోలేని అవమానం ఎదురైంది. అసలేం జరిగిందో ఇప్పుడు చూద్దాం..గర్జించని బ్యాట్!రోహిత్ ఫ్లాప్ షో కంటిన్యూ అవుతోంది. అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా వైఫల్యాలు చూస్తున్న హిట్‌మ్యాన్.. దేశవాళీల్లోనూ దాన్నే కొనసాగిస్తున్నాడు. రంజీ ట్రోఫీలో భాగంగా జమ్మూ కశ్మీర్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన హిట్‌మ్యాన్ 19 బంతుల్లో 3 పరుగులే చేసి ఔట్ అయ్యాడు. ఉమర్ రజీన్ మీర్



అనే అనామక బౌలర్ చేతుల్లో ఔటై అభిమానుల్ని తీవ్రంగా నిరాశపర్చాడు హిట్‌మ్యాన్. క్రీజులో ఉన్నంత సేపు పరుగులు చేసేందుకు తీవ్రంగా ఇబ్బంది పడ్డాడు. భారీ షాట్లను కొట్టేందుకు ప్రయత్నించినా సరిగ్గా టైమింగ్ చేయలేకపోయాడు రోహిత్. డిఫెన్స్‌లోనూ తడబడుతూ కనిపించాడు.

ఇదేం బ్యాటింగ్?ఉమర్ మీర్ ఆఫ్ సైడ్ వేసిన బంతి కాస్త ఎత్తులో రావడంతో దాన్ని పుల్ చేయబోయాడు రోహిత్. కానీ బంతి అతడి బ్యాట్ ఎడ్జ్ తీసుకొని గాల్లోకి లేచింది. దీంతో స్లిప్ ఫీల్డర్ క్యాచ్ అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్‌తో పాటు ఇతర టీమిండియా స్టార్లు కూడా దారుణంగా విఫలమయ్యారు. యశస్వి జైస్వాల్ (4), అజింక్యా రహానె (12), శ్రేయస్ అయ్యర్ (11), శివమ్ దూబె (0) రెండంకెల స్కోరు చేసేందుకు కూడా చెమటోడ్చారు. దీంతో ముంబై ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 33.2 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఇన్నింగ్స్ స్టార్ట్ చేసిన జమ్మూ ప్రస్తుతం 13.5 ఓవర్లలో వికెట్ నష్టానికి 42 పరుగులతో ఉంది. ఈ మ్యాచ్‌లో రోహిత్ బ్యాటింగ్‌పై అనేక విమర్శలు వస్తున్నాయి. ఇక అతడ్ని దేవుడే కాపాడాలనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అనామక బౌలర్‌కు వికెట్ అప్పగించడం ఏంటి? ఆ స్థాయి ఆటగాడికి ఇది తట్టుకోలేని అవమానమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# కోహ్లీపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు.. సచిన్‌తో పోలిస్తే అంటూ

క్రికెట్‌లో ఎవరు గ్రేట్ బ్యాటర్? ఎవరు తోపు బౌలర్? లాంటి డిస్కషన్స్ ఎప్పుడూ నడుస్తూ ఉంటాయి. ఎవరైనా కొత్త ఆటగాడు వచ్చి సంచలన ప్రదర్శనలు ఇచ్చినప్పుడు, కొన్నాళ్ల పాటు నిలకడగా రాణించినప్పుడు ఇలాంటి చర్చలు మరింత ఊపందుకుంటాయి. ముఖ్యంగా ఎవరు గొప్ప బ్యాటర్? అనే డిస్కషన్ అయితే ఎప్పటికీ జరుగుతూనే ఉంటుంది. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్, కింగ్ విరాట్ కోహ్లీ మధ్య కంపారిజన్స్ కూడా చూస్తూనే ఉన్నాం. ఇద్దరిలో ఎవరు గ్రేట్? అంటూ సోషల్ మీడియాలోనూ అనేక చర్చలు జరుగుతుంటాయి. ఈ అంశంపై తాజాగా స్పందించారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆయన ఏమన్నారంటే..ఇద్దరూ ఇద్దరే!ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌కు వెళ్లిన సీఎం రేవంత్.. అక్కడ మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా పలు అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి,



ఆర్థిక పురోగతితో పాటు ఇతర అంశాల మీదా స్పందించారు. మాటల్లో భాగంగా క్రికెట్ ప్రస్తావన రాగానే సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్‌తో పాటు విరాట్ కోహ్లీ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు రేవంత్. ఒకవైపు సచిన్, గవాస్కర్‌ను పొగుడుతూనే మరోవైపు ఇది అతడి జమానా అంటూ విరాట్‌ను పొగడ్తల్లో ముంచెత్తారు సీఎం.ఇది అతడి జమానా!'క్రికెట్‌లో సచిన్ టెండూల్కర్, సునీల్ గవాస్కర్ ఇద్దరూ దిగ్గజాలుగా చెప్పాలి. కానీ ఇది విరాట్ కోహ్లీ జమానా. ఈ ఆట ఎలా ఆడాలో అతడు నేర్పిస్తున్నాడు' అని రేవంత్ చెప్పుకొచ్చారు. ఒకవైపు సచిన్ గ్రేట్ అంటూనే మరోవైపు కోహ్లీ కూడా తోపు అంటూ ఇద్దర్నీ ప్రశంసల్లో ముంచెత్తారు ముఖ్యమంత్రి. ఈ తరం కోహ్లీదేనని మెచ్చుకున్నారు. కాగా, రేవంత్ దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీతో రేవంత్ భేటీ అయ్యారు. తెలంగాణలో ఇన్వెస్ట్‌మెంట్‌కు గల అవకాశాలపై మీటింగ్‌లో వివరించారు.

# బడా షేరు కళకళ..చిన్న స్టాక్స్ విలవిల

స్టాక్ మార్కెట్లో బుధవా రం మిశ్రమ ట్రెండ్ కన్పించింది. సానుకూల అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో మదుపరులు బ్లూచిప్ ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లకు పాల్పడటంతో సెన్సెక్స్, నిఫ్టీ మళ్లీ లాభాల...బడా షేరు కళకళ.. చిన్న స్టాక్స్ విలవిలమార్కెట్‌లో మిశ్రమ స్పందన.. 567 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్‌ఒక శాతానికి పైగా నష్టపోయిన స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు

రూ.2.18 లక్షల కోట్లు తగ్గిన సంపదముంబై: స్టాక్ మార్కెట్లో బుధవా రం మిశ్రమ ట్రెండ్ కన్పించింది. సానుకూల అంతర్జాతీయ సంకేతాల నేపథ్యంలో మదుపరులు బ్లూచిప్ ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లకు పాల్పడటంతో సెన్సెక్స్, నిఫ్టీ మళ్లీ లాభాల బాట పట్టాయి. సెన్సెక్స్ ఒకదశలో 624.77 పాయింట్లు పెరిగి 76,463.13 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 566.63 పాయింట్ల లాభంతో 76,404.99 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 130.70 పాయింట్ల వృద్ధితో 23,155.35 వద్ద ముగిసింది. ప్రధాన కంపెనీల షేర్లకు డిమాండ్ పెరిగినప్పటికీ చిన్న, మధ్య స్థాయి షేర్లలో మాత్రం అమ్మకాలు కొనసాగాయి.దాంతో బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.56 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం క్షీణించాయి. డిసెంబరు త్రైమాసిక ఆర్థిక ఫలితాలు నిరాశపరచడంతో హైదరాబాద్ కంపె నీ సైయెంట్ డీఎల్ఎం




షేరు 14 శాతం మేర క్షీణించి రూ.515.70కి పడిపోయింది. స్మాల్, మిడ్‌క్యాప్ షేర్లలో అమ్మకాల కారణంగా బీఎసఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2.18 లక్షల కోట్లు తగ్గి రూ.421.88 లక్షల కోట్లకు పడిపోయింది.ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ 23 పైసలు పెరిగి రూ.86.35 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా డాలర్ కాస్త బలహీనపడటంతోపాటు ప్రధాన ఈక్విటీల్లో కొనుగోళ్లు ఇందుకు దోహదపడ్డాయి.

# రంజీలోనూ ఫ్లాప్ షో.. 3 పరుగులకే రోహిత్ శర్మ ఔట్



**ముంబై:** రోహిత్ శర్మ ఫ్లాప్ షో కొనసాగుతోంది. రంజీలోనూ అతను రాణించలేకపోయాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో ముగిసిన టెస్టు సిరీస్‌లో వరుసగా విఫలమైన రోహిత్ శర్మ.. దేశవాళీ క్రికెట్‌లో కూడా అదే ఫామ్‌ను కొనసాగించాడు. రంజీ ట్రోఫీలో భాగంగా ఇవాళ జమ్మూ కశ్మీర్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను మూడు పరుగులకే ఔటయ్యాడు. 19 బంతులు ఆడిన రోహిత్ .. బంతుల్ని బౌండరీకి తరలించడంలో విఫలం అయ్యాడు. కశ్మీర్ బౌలర్ వేసిన బౌన్సర్‌కు అతను చిక్కాడు. ఫాస్ట్ బౌలర్ ఉమర్ నాజిర్ మీర్ అతన్ని ఔట్ చేశాడు. షార్ట్ ఆఫ్ లెన్త్ బంతిని .. హుక్ షాట్ ఆడబోయి రోహిత్ మిడాఫ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. యుధిర్ సింగ్ అతని క్యాచ్ పట్టేశాడు.ఓపెనింగ్ పార్ట్నర్ యశస్వి జైస్వాల్ కూడా స్వల్ప రన్స్‌కే నిష్క్రమించాడు. జైస్వాల్ 4 రన్స్‌కే ఔటయ్యాడు. అకిబ్ నబీ బౌలింగ్‌లో అతను ఎల్బీడబ్ల్యూ ఔటయ్యాడు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ముంబై కష్టాల్లో ఉన్నది. ఓ దశలో 47 పరుగులకే ఆ జట్టు ఏడు వికెట్లను కోల్పోయింది. అయితే 8వ వికెట్‌కు శార్దూల్ ఠాకూర్, తనుష్ కొటియాన్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. తాజా సమాచారం ప్రకారం 28 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 110 రన్స్ చేసింది. ఠాకూర్ 41, తనుష్ 26 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్పల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో మొదలైన



మార్కెట్లు.. చివరి వరకు గ్రీన్ మార్క్‌లోనే కొనసాగాయి. క్రితం సెషన్ పోలిస్తే సెన్సెక్స్ 76,414.52 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 76,202.12 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 76,743.54 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. ట్రేడింగ్‌లో దాదాపు 2,017 షేర్లు లాభాలపడ్డాయి. మరో 1,780 షేర్లు పతనమయ్యాయి.నిఫ్టీలో అల్ట్రాటెక్ సిమె ంట్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, విప్రో, శ్రీరామ్ ఫైనాన్స్, ఐషర్ మోటార్స్ లాభపడ్డాయి. బీపీసీఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, పవర్ గ్రిడ్ కార్ప్, రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్ట పోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు రెండుశాతం పెరగ్గా..

స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒక శాతం పెరిగింది. ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, మీడియా, ఫార్మా రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు వృద్ధిని నమోదు చేశాయి. మరోవైపు ఆయిల్, గ్యాస్, ప్రైవేట్ బ్యాంక్ సూచీలు నష్టపోయాయి.

# వారానికి 90 గంటల పని విధానంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన అదార్ పూనావాలా..!



రోజులో ఎనిమిది, తొమ్మిది గంటలకు మించి ఎక్కువ పని చేస్తే మెరుగైన ఉత్పా దకత సాధించలేరని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆ ఫ్ ఇండియా సీఈవో అదార్ పూనావాలా తెలిపారు. ఇటీవల లారెన్స్ అండ్ టూబ్రో చైర్మన్ చేసిన వారంలో 90 గంటల పనిపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారాల్లో కూడా తన ఉద్యోగులను పని చేయిం చలేక పోతున్నందుకు తాను చింతిస్తున్నానని సుబ్రహ్మణ్యన్ పేర్కొన్నారు. తాజాగా ఓ వైబ్‌సైట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అదార్ పూనావాలా మాట్లాడుతూ.. మనిషి ఎంత వరకు భరించ గలుగుతాడన్నారు. ఎనిమిది, తొమ్మిది గంటలకు మంచి పని చేస్తే మెరుగైన ఉత్పాదకత సాధించేరన్నారు. కొన్ని సార్లు ఎక్కువగా పని చేయాల్సి వస్తుందన్నారు. కానీ, ప్రతిరోజూ అలా చేయడం సాధ్యం కాదన్నారు.సోమవారం నుంచి ఆదివారం వరకు ఆఫీసుల్లోనూ పని చేయలేరని చెప్పారు. ఇది కొంచెం ఆచరణాత్మకం కాదన్నారు. తాను కరోనా సమయంలో రాత్రి 11 గంటల వరకు ఇంటికి వెళ్లేవాడనని తెలిపారు. పనిలో ఎంత సమయం వెచ్చించాలన్న విషయం మనం ఉన్న పరిస్థితులను బట్టి ఉంటుందన్నారు. ఎవరైనా కొత్త వ్యాపారాన్ని మొదలు పెడితే.. లక్ష్యాన్ని సాధించేందుకు ఎక్కువగా కష్టపడాల్సి ఉంటుందన్నారు. పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కష్టపడి పని చేసేందుకు వేరే ప్రత్నామ్నాయం లేదన్న ఆయన.. ఎంత వ్యూహాత్మకంగా, నాణ్యంగా చేస్తున్నామనేదే కీలకమైన విషయమన్నారు. ఎల్‌అండ్‌టీ చైర్మన్ సుబ్రహ్మణ్యన్ వారానికి 90 గంటల పని విధానాన్ని సమర్థించారు. ఆయన వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. అంతకు ముందు ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి సైతం 70 గంటలు పని చేయాలన్న విషయం తెలిసిందే.

# 365 వ్యాలిడిటీతో బీఎస్ఎన్ఎల్ సరికొత్త కొత్త ప్లాన్..! ఫుల్ డిటెయిల్స్ ఇవే..!

ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ఈ ప్లాన్‌తో తరుచుగా రీచార్జ్ చేసుకునే తిప్పలు తప్పనున్నాయి. ఇటీవల బీఎస్ఎన్ఎల్ 425 రోజుల రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. ఇప్పుడు యూజర్లకు అలాంటి కొత్త ప్లాన్‌నే తీసుకురాగా.. పోటీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల్లో టెన్షన్‌ను పెంచుతున్నది. బీఎస్ఎస్ఎల్ కొత్తగా 365 రోజుల వాలిడిటీ ప్లాన్‌ను పరిచయం చేసింది. ఇందులో యూజర్లకు రూ.1999తో రీచార్జ్ చేసుకుంటే మొత్తం 600 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అలాగే, అన్‌లిమిటెడ్ కాలింగ్ సౌకర్యం ఉంటుంది.యూజర్లు ఎక్కువగా ఎలాంటి పరిమితి లేకుండా డేటా, కాలింగ్‌ను ఆస్వాదించాలని కోరుకుంటారు. ఈ క్రమంలో ఇది యూజర్లకు ఫీచర్ రిచ్ ప్యాకేజీని అందిస్తున్నది. స్మార్ట్‌ఫోన్స్ ఎక్కువగా వాడే వారికి ఇది అత్యుత్తమ ప్లాన్ అని బీఎస్ఎన్ఎల్ పేర్కొంటుంది. ఒక్కసారి రీచార్జ్ చేస్తే 365 రోజులు చెల్లుబాటవుతుందని.. పదే పదే రీచార్జ్ చేయాల్సిన అవసరం ఉండదని చెబుతున్నది.

ఈ ప్లాన్‌లో అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ వాయిస్ కాల్ సౌకర్యం ఉంటుంది. ఇక రోజూ వంద ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్లాన్‌లో హైలెట్ 600 జీబీ డేటా. ప్రతి రోజు 1.5 జీబీ కంటే ఎక్కువగా డేటా అందుతుంది. అలాగే, కాలర్ ట్యూన్స్ సహా వాస్ సేవలు సైతం పొందవచ్చు. ఇతర టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల ప్లాన్‌లతో పోలిస్తే.. ఈ ప్లాన్ చౌకగా ఉంటుందని టెలికాం దిగ్గజం పేర్కొంటుంది.



# బంపరాఫర్.. రూపాయి ఖర్చు లేకుండా ఫ్రీగా థియేటర్‌లో అక్షయ్ కుమార్ సినిమా

బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ నటించిన తాజా చిత్రం స్కై ఫోర్స్' ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్




బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. అయితే ఈ సినిమా విడుదలకు ముందే బంపరాఫర్ ప్రకటించింది చిత్రబృందం. ఈ సినిమాకు బుక్ మై షోలో రూ.250 విలువైన కూపన్ కోడ్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. 250 అనే కూపన్ కోడ్‌ని ఎంటర్ చేస్తే ఫ్రీగా సినిమా చూడవచ్చని తెలిపింది. ఈ ఆఫర్ విడుదల రోజైన 24 నుంచి రిపబ్లిక్ డే వరకు కొనసాగుతుందని తెలిపింది. ఈ ఆఫర్‌ను పొందడానికి ప్రకటించింది.

# ఆ విషయం తెలియదు.. సుకుమార్ ఇంటి పక్కన లేను కాబట్టి రాలేదు.. ఐటీ దాడులపై వెంకటేశ్, అనిల్ రావిపూడి



సినీ ప్రముఖుల నివాసాల్లో మంగళవారం ఉదయం నుంచి ఐటీ అధికారులు దాడులు కొనసాగుతున్నాయని తెలిసిందే. వరుసగా మూడో రోజూ ఐటీ అధికారులు సోదాలు చేపడుతున్నారు. ప్రముఖ నిర్మాత రాజు నివాసాలు, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఆఫీసుతోపాటు మైత్రీ మూవీ మేకర్స్, మ్యాంగో మీడియా సంస్థలు, పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్‌తోపాటు దిల్ రాజు సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ.. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంక్రాంతికి వస్తున్నాం టీం స్పందించింది. ప్రొడ్యూసర్ మీద ఐటీ దాడులు జరిగే స్థాయికి ఈ సినిమా కలెక్షన్స్ రావడం గురించి రిపోర్టర్ ప్రశ్నించగా.. నిజమా.. ఐటీ దాడుల విషయం నాకు తెలియదని హీరో వెంకటేశ్ అన్నాడు. డైరెక్టర్ అనిల్ రావిపూడి స్పందిస్తూ.. ప్రతీ రెండేళ్లకోసారి ఐటీ దాడులు జరుగడం సహజం. దిల్ రాజుపైనే కాదు చాలా మంది ఇండ్లల్లో ఐటీ దాడుదలు జరిగాయి. సంక్రాంతికి వస్తున్నామని మేమంటే.. సంక్రాంతికి వస్తున్నామని ఐటీ వాళ్లు వచ్చారు. నా ఇంటిపై అయితే ఐటీ దాడులు జరుగలేదన్నాడు.

సుకుమార్ ఇంట్లో ఐటీ దాడుల గురించి అడుగగా.. సుకుమార్ ఇంటి పక్కన నేను లేను కాబట్టి ఐటీ అధికారులు రాలేదు. త్వరలోనే సుకుమార్ ఇంటి పక్కకు షిఫ్ట్ అవుతున్నాను. ఇప్పుడు మీరు అడిగారు కాబట్టి కచ్చితంగా వాళ్ళు వచ్చే అవకాశం ఉందంటూ చమత్కరించాడు అనిల్ రావిపూడి .ఐటీ అధికారులు సినీ సంస్థలకు ఫైనాన్స్ చేస్తున్న వారి నివాసాలు, కార్యాలయాల్లో అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిర్మాత నెక్కంటి శ్రీధర్ నివాసంతోపాటు ఇటీవల విడుదలైన భారీ బడ్జెట్ సినిమాల ఇండ్లలో సోదాలు కొనసాగుతున్నాయి.

ఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదు: దిల్ రాజుఐటీ సోదాలు నా ఒక్కడిపైనే జరుగడం లేదని నిర్మాత దిల్ రాజు అన్నారు. ఇండస్ట్రీ మొత్తం సోదాలు కొనసాగుతున్నాయని తెలియజేశారు. తాను విజయ్‌తో తెరకెక్కించిన వారిసు (వారసుడు) సినిమా రూ.120 కోట్లు మాత్రమే వసూళ్లు చేసిందని దిల్ రాజు ఐటీ అధికారులకు చెప్పినట్టు తెలిసింది. అంతేకాదు విజయ్‌కు రూ.40 కోట్లు రెమ్యునరేషన్ ఇచ్చాం. ఈ సినిమాకు వచ్చిన నష్టాలను పూడ్చేందుకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు రూ.60 కోట్ల నష్టపరిహారం చెల్లించామని చెప్పినట్టు సమాచారం.ఐటీ అధికారులు సోదాల్లో భాగంగా ఇప్పటికే దిల్ రాజు భార్య తేజస్వినిని బ్యాంక్‌కు తీసుకెళ్లారని తెలిసిందే. . బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని తేజస్విని చెప్పారు.

# చెక్‌బౌన్స్ కేసుపై స్పందించిన రామ్ గోపాల్ వర్మ


చెక్‌బౌన్స్ కేసు వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి అంధేరీ మెజిస్ట్రేట్ కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించడంతో పాటు వర్మపై నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.2018లో రాంగోపాల్ వర్మపై చెక్‌బౌన్స్ కేసు నమోదు అవ్వగా.. మహేష్‌చంద్ర మిశ్రా అనే వ్యక్తి శ్రీ అనే కంపెనీ పేరుతో వర్మపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు విచారణ జరుగుతుండగా.. వర్మ ఒక్కసారి కూడా కోర్టుకు హాజరుకావడం లేదు. దీంతో ఆగ్రహించిన కోర్టు వర్మపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. రాబోయే మూడు నెలల్లో ఫిర్యాదు దారుడికి రూ.3.72 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. లేదంటే మూడు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని మెజిస్ట్రేట్ తీర్పు వెల్లడించింది.అయితే ఈ కేసుకు సంబంధించి ట్విట్టర్ వేదికగా స్పందించారు వర్మ. నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను.. ఇది 7 ఏండ్ల క్రితం నాటి విషయం. నా మాజీ ఉద్యోగితో ?

2.38 లక్షల వివాదానికి సంబంధించినది. నా న్యాయవాదులు ఈ ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నారు. కేసు ప్రస్తుతం



కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకంటే ఏం చెప్పలేను అంటూ ఆర్జీవీ రాసుకోచ్చాడు.

# బ్యాక్ టు వర్క్.. వెబ్ సిరీస్ షూట్‌లో సమంత



తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత సిటాడెల్ వెబ్ ప్రాజెక్ట్‌తో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే.యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది.మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.

## ఇంటర్వెల్‌కే మొత్తం డబ్బు ఇచ్చేయొచ్చు..

# అఖండ 2పై ఎస్ థమన్

టాలీవుడ్ యాక్టర్ నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం అఖండ 2 షూట్‌తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. బోయపాటి శీను డైరెక్షన్‌లో అఖండ్‌కు సీక్వెల్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఎస్ థమన్‌మరోసారి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని తెలిసిందే. ఈ సినిమాను 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే ప్రకటించారు.తాజాగా డాకు మహారాజ్ సక్సెస్ ఈవెంట్‌లో ఎస్ థమన్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. డాకు మహారాజ్ తీసుకొచ్చి ఇక్కడ ఆపింది. అఖండ 2 ఏం చేస్తుందో నాకు తెలుస్తోంది. అసలు మామూలుగా ఉండదు.. మీరు ముందుగా ప్రిపేర్ అవ్వండి.. అయిపోండి. బోయపాటి మామూలు కసిగా లేదు. ఇంటర్వెల్‌కే మొత్తం డబ్బు ఇచ్చేయొచ్చు. సెకండాఫ్ మనకు అదనపు వినోదమన్నమాట. ఇప్పటి నుంచే ప్రిపేర్ అవుతున్నాం. ఆ సినిమాకు ఎలా చేయాలని ఇప్పటినుంచే చదువుకుంటున్నామంటూ చెప్పుకొచ్చాడు. ఇప్పుకీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతూ అభిమానులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.బాలయ్య ఆశీస్సులు తీసుకుని..సంగీతం హిట్టయితే సినిమా సగం హిట్టయినట్టే. ఈయన సినిమా హిట్టవడం కాదు.. ఎక్కడిక్కడ ఎక్కడికక్కడ ఊఫర్లు, స్పీకర్లు బ్లాస్ట్ అవుతున్నాయి. సినిమాను అర్థం చేసుకోవడం వేరు.. మామూలుగా వారి పని నిర్వర్తించడం వేరు. ఇంత కంటెంట్ ఇస్తున్నాం. మరి సంగీతం, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎలా ఉంటుందనే దానికి స్పందన జనం నుంచి కాదు.. ముందు మా నుంచి రావాలన్నాడు. పాటలే కాదు.. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ స్పీకర్లు, బాక్స్ బద్దలైపోయేలా బాణీలను సమకూర్చిన మా తమ్ముడికి నా ఆశీస్సులు తెలియజేసుకుంటున్నానని అని బాలకృష్ణ చెప్పగానే.. బాలయ్య కాళ్లకు నమస్కారం చేసి దీవెనలు అందుకున్నాడు థమన్.ఇటీవలే యూపీలోని మహాకుంభ్‌మేళాలో షూటింగ్ మొదలు కాగా.. ఈ షెడ్యూల్‌ను పూర్తయింది. మరోవైపు బోయపాటి టీం రీసెంట్‌గా లొకేషన్ వేటలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నందిగామలో పర్యటించింది.నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం నిర్మిస్తున్నారు.



# నేను బ్లాక్ మనీ తీసుకోను.. నాదంతా వైట్ : విక్టరీ వెంకటేష్




విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ సంక్రాంతికి వస్తున్నాం మీనాక్షి చౌదరి ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా.. కేవలం 9 రోజుల్లోనే రూ.230 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో తాజాగా మూవీ టీం సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేసింది.ఇందులో దర్శకుడు అనిల్ రావిపూడితో పాటు నటుడు వెంకటేశ్ పాల్గొన్నారు. అయితే గత మూడు రోజులుగా టాలీవుడ్ ప్రముఖులపై ఐటీ రైడ్‌లు అవుతున్న నేపథ్యంలో ఒక రిపోర్టర్ వెంకటేశ్‌ని అడుగుతూ.. హీరోలు కనుక మొత్తం వైట్ మనీ తీసుకుంటే ఏ నిర్మాతకు బ్లాక్ ఇవ్వవలసిన అవసరం లేదు. దీనిపై మీరేం అంటారు అంటూ రిపోర్టర్ వెంకీని ప్రశ్నించగా.. వెంకీ మాట్లాడుతూ..

మిగత హీరోల గురించి నాకు తెలియదు. నాదాంతా ఫుల్ వైట్. నేను తీసుకొనేదే కొంత అది కూడా వైట్‌లోనే.. అది కూడా నా చేతికి రాదు. ఆఫీస్‌కు వెళుతుంది. అందులో నుంచి కూడా నా ఖర్చుల కోసం తీసుకుంటాను అంటూ వెంకటేశ్ చెప్పుకోచ్చాడు.

## నేను రిటైర్ కావడం సంతోషంగా ఉంది.. ఛావా మూవీ ఈవెంట్‌లో రష్మిక మందన్నా షాకింగ్ కామెంట్స్



బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం ఛావా లక్ష్మణ్ ఉటేకం దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రష్మిక తనకు ఇంత ముఖ్యమైన పాత్ర పోషించే అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలియజేసింది.అంతేకాదు తన పాత్ర ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ.. ఫన్నీగా కామెంట్ చేసింది. ఈ అవకాశం ఒక గౌరవంగా భావిస్తున్నా. దక్షిణాది నుండి వచ్చిన ఓ అమ్మాయికి మహారాణిగా యేసుబాయి పాత్ర పోషించే అవ కాశం రావడం నా జీవితంలో నేను కోరుకునే అత్యంత గౌరవప్రదమైన.. గొప్ప ప్రత్యేకత కలిగిన విషయం.తర్వాత నేను రిటైర్ కావడం సంతోషంగా ఉందని లక్ష్మణ్ సర్‌కు చెబుతున్నానంది రష్మిక మందన్నా అన్నారు.'నేను ఏడ్చే వ్యక్తిని కాదు, కానీ ఈ ట్రైలర్ నన్ను ఏడిపించేసింది. విక్కీ కౌశల్ దేవుడిలా కనిపిస్తున్నాడు.. అతను ఛావా.' అంటూ చెప్పుకొచ్చింది రష్మిక మందన్నా. ఇంతకీ రష్మిక మందన్నా కేవలం తన పాత్రనుద్దేశించి మాత్రమే ఇలా మాట్లాడిందా..? లేదంటే నిజంగా రిటైర్‌మెంట్ తీసుకుంటుందా..? అంటూ నెట్టింట తెగ చర్చ నడుస్తోంది.